# GOVERNMENT DEGREE COLLEGE
# PEDDAPALLI
## PEDDAPALLI DISTRICT – 505174

Government Degree College
Peddapalli

# తెలుగు విభాగం

# JIGNASA STUDENT STUDY PROJECT
# (2023)

## TITLE

# COLLECTION OF POETS

## Synopsis


Submitted by
U.Anusha BA II
B. Ashish BA II
B.Rashmitha BA II
K.Ankitha BCOM III
T.Ravi Teja BCOM III

Under the guidance of
N.KIRANMAI
Lecturer in Telugu
Government Degree College Peddapalli

# COLLECTION OF POETS

## కవిత్రయం

- వేద వ్యాస మహర్షి సంస్కృతంలో రచించిన మహా భారతాన్ని తెలుగు పద్య కావ్యంగా అనువదించిన ముగ్గురు కవులు తెలుగు సాహితీ చరిత్రలో కవిత్రయంగా మన్ననలు అందుకున్నారు.
- మహాభారతం పంచమ వేదంగా పరిగణించబడే భారత ఇతిహాసం.
- వ్యాస మహర్షి భారతాన్ని చెప్తూ ఉంటే వినాయకుడు ఆపకుండా రాయడం జరిగింది.
- వైశంపాయనుడు జనమేజయుడికి చెప్పడంతో మహాభారత కథ మొదలైంది.
- సంస్కృతం నుండి అనువదించినప్పటికీ తెలుగులో దీనిని స్వతంత్ర కావ్యంగా తీర్చిదిద్దిన వారు నన్నయ తిక్కన ఎర్రన.
- వీరిని కవిత్రయం అనడం జరిగింది.
- సంస్కృతంలో వ్రాసిన మహాభారతానికి తెలుగు అనువాదం 11 నుండి 14 శతాబ్దాల మధ్య జరిగింది.

# నన్నయ్య భట్టారకుడు

- కవిత్రయంలో మొదటి వాడు నన్నయ్య.
- ఇతను 11వ శతాబ్దానికి చెందినవాడు.
- రాజమహేంద్ర వరాన్ని రాజధానిగా చేసుకుని చాళుక్య దేశాన్ని పరిపాలించిన రాజరాజ నరేంద్రుని యొక్క ఆస్థాన కవి నన్నయ్య.
- రాజరాజ నరేంద్రుడు తన పూర్వీకులైన భరత వంశస్థుల చరిత్రను తెలుగులోకి అనువదించమని నన్నయ్యను కోరడం వలన భారతంధ్రీకరణ జరిగింది.
- నన్నయ్య మహాభారతంలో ఆదిపర్వం, సభ పర్వం, అరణ్యపర్వంలో నాలుగవ ఆశ్వాసంలో 142 పద్యమైనా "శారద రాత్రులుజ్వల" అనే పద్యం వరకు రచించడం జరిగింది.
- నన్నయ్య భారత రచనతో పాటు ఆంధ్రశబ్ద చింతామణి, చాముండికా విలాసము, ఇంద్ర విజయము, లక్షణసారము, రాఘవాభ్యుదయం అనే రచనలు కూడా చేయడం జరిగింది.
- తెలుగులో మహాభారతం ఆదికావ్యం కావడం వలన నన్నయ్యకు "ఆదికవి" అనే బిరుదు కలదు.
- దీనితోపాటు వాగను శాసనుడు/ శబ్ద శాసనుడు అనే బిరుదు కూడా కలదు.
- నన్నయ మహాభారత రచనకు అతని స్నేహితుడైన నారాయణభట్టు సహాయం చేయడం జరిగింది.
- ప్రసన్న కథాకలితార్థయుక్తి, అక్షర రమ్యత, నానా రుచిరార్థ సూక్తి నిధిత్వం అనేవి నన్నయ్య యొక్క కవిత్వ లక్షణాలు.

## తిక్కన సోమయాజి

- కవిత్రయంలో రెండవ వాడు తిక్కన.
- ఇతను 13వ శతాబ్దానికి చెందినవాడు.
- ఇతని యొక్క తల్లిదండ్రులు కొమ్మన, అన్నమ్మలు.
- నెల్లూరును పరిపాలించిన మనుమసిద్ధి యొక్క ఆస్థాన కవి, మంత్రి తిక్కన.
- తిక్కనకు కవిబ్రహ్మ, ఉభయ కవి మిత్రుడు అనే బిరుదులు కలవు.
- తిక్కన మహాభారతంలో విరాటపర్వం మొదలుకొని స్వర్గారోహణ పర్వం వరకు మొత్తం 15 పర్వాలను తెలుగులోకి అనువదించడం జరిగింది.
- తిక్కన తొలి రచన నిర్వచనోత్తర రామాయణము.
- దీనితో పాటు విజయసేనము, కవిసార్వభౌమ చందస్సు, కృష్ణ శతకం కూడా రచించాడు.
- తన భారతాన్ని హరిహరనాధునికి, నిర్వచనోత్తర రామాయణంను మామ అని పిలిచిన మనుమసిద్ధికి అంకితం ఇచ్చాడు.
- తిక్కన తన కావ్యాల్లో అచ్చ తెలుగు పదాలను, తెలుగు నుడికారాన్ని అధికంగా ప్రయోగించాడు.
- నాటకీయత, రసపోషణ, వర్ణనా నైపుణ్యం తిక్కన రచనల్లో కనిపిస్తుంది.
- తిక్కన కథను తాను చెప్పినట్లుగా కాకుండా నాటకంలోని పాత్రలు మన ఎదుట నిలబడి వ్యవహరించినట్లు రచించాడు ఒక నాటకాన్ని చూస్తున్న అనుభవం కలుగుతుంది.

<u>ఎఱ్ఱాప్రగడ</u>

- కవిత్రయంలో మూడవ వాడు ఎర్రన.
- ఎర్రన 14వ శతాబ్దానికి చెందినవాడు.
- పోతమాంబిక సూరనార్యుడు ఇతని యొక్క తల్లిదండ్రులు.
- ప్రోలయ వేమారెడ్డి యొక్క ఆస్థాన కవి ఎర్రన.
- ఎర్రనకు ప్రబంధ పరమేశ్వరుడు, శంబుదాసుడు అనే బిరుదులు కలవు.
- ఎర్రన హరివంశం, నృసింహ పురాణం, మహాభారతంలోని అరణ్యపర్వశేషం రచించడం జరిగింది.
- ఎర్రన తాను రచించిన అరణ్య పర్వశేషాన్ని నన్నయ రచనతో కలిపి రాజరాజ నరేంద్రునికి అంకితం ఇచ్చాడు, హరివంశాన్ని ప్రోలయ వేమారెడ్డికి, నృసింహ పురాణాన్ని అహోబిలం నరసింహ స్వామికి అంకితం చేశాడు.
- ఎర్రన శైలి వర్ణనాత్మక శైలి, ప్రబంధశైలి, సూక్తి వైచిత్రి.

.